# నీ సందేశాన్ని అందించు

ఇప్పటివరకు నీవు చేసినదంతా, ఈ సమయంకొరకు నిన్ను సిద్ధపరచడానికి సంబంధించిందే, ఇప్పుడు నీవు సందేశాన్ని అందిస్తావ్. గంటను చేసేవాడు అది మ్రోగడాన్ని ఎదురు చూచునట్టు, మరియు పాట వ్రాసేవాడు అది పాడడాన్ని ఎదురు చూచునట్టు, వర్తమానికుడు వర్తమానాన్ని నిర్మించేది దాన్ని అందించాలనే ఎదురుచూపుతోనే. గంట అనేది మ్రోగేవరకు గంటకాదు; పాట అనేది అది పాడే వరకు పాటకాదు; అలారం అనేది శబ్దం చేసేవరకు అది అలారం కాదు; అలాగే వర్తమానం అది అందింపబడేవరకు వర్తమానం కాదు.

సిద్ధపాటులో నీవు పడిన కష్టముయొక్క ఫలితమంతా నీ వర్తమానాన్ని ఎలా అందించావో అనేదే నిర్ణయిస్తుంది. ప్రతి అంచయు ప్రాముఖ్యమైనదే. దేనిని చిన్న చూపు చూడనవసరంలేదు; ఒకదానికంటే మరిదేనికైనా ఎక్కువ ప్రాముఖ్యత యివ్వవలసివస్తే, అది సందేశాన్ని అందించడానికే అయ్యుండాలి. ఇది అన్నిటికంటే పైనున్న మెట్టు, శిఖరాగ్రము, తగ్గిన అంచలయొక్క గురి అదే. పైమెట్టుకు చేరేవరకు గల ప్రతిమెట్టును పునరావలోకనం చేద్దాం:

నీ సందేశాన్ని అందించు
నీ వర్తమానాన్ని జీర్ణం చేసికో
నీ వర్తమానాన్ని ప్రకాశవంతం గావించు
నీ ఆలోచనలను క్రమబద్ధం చేసికో
నీ తలంపును పరిశోధన చేయడం
నీ తలంపును క్రమబద్ధం చేసికొనడం
తలంపును తెచ్చుకొనడం

## అది ప్రదర్శనం యివ్వడంకాదు

ఈ సమయంలో తీసికొనవలసిన అతి ప్రాముఖ్యమైన హెచ్చరిక ఏమంటే – స్టేజిమీద యాక్టర్ వచ్చి తన భాగాన్ని నటించి పోయినట్టు, సందేశం అందించడమనేది ప్రదర్శన మివ్వడం కాదు సుమీ. బహు తరచుగా, వర్తమానాన్ని అందించిన తరువాత, “ఏమి

నెరవేర్చబడింది?" అని విచారించేదానికి బదులు, "నేను ఎలా చేశాను?" అని ప్రసంగీకుడు ఎవరినో ఒకరిని అడగడం కద్దు. దానితో పాటు, మరి తరచుగా, అతడు యిచ్చిన సందేశానికి బదులు మాట్లాడగలిగిన వర్తమానికుని సామర్థ్యాన్ని శ్రోతలు పొగడుతూ ఉంటారు. సువార్తికుని ప్రోత్సాహం అవసరమే, అయినా, అతని సందేశం బాగా అర్థమయ్యింది అనే భావనతో ప్రోత్సహించబడాలేగాని, అతడు బాగా మాట్లాడాడు అని వినడానికి కాదు. Tom Holland అనే ప్రఖ్యాతిగాంచిన అమెరికా సువార్తికుడు మరియు మాట్లాడడాన్ని గూర్చిన ఉపదేశకుడు యిలా అన్నాడు: "తెలివిగలిగి తమాషాగా తర్ఫీదు చేయబడిన స్వరంతో తంత్రంచేయడం సువార్త ప్రకటన కాదు; గాని అది, దేవుని సత్యమనే అగ్నితో నిండుకొనిన నీతిమంతుని పనియైయుంది."

## ప్రసంగించే పద్ధతి

ఆయా ప్రసంగీకులు ప్రసంగించే ఆయా పద్ధతులను ఫలభరితంగా ఉపయోగించారు. కొందరు ఒక పద్ధతితో బాగా చేస్తారు. మరికొందరు యింకో పద్ధతితో బాగా చేస్తారు. కొద్దిమంది మాత్రం చేతిప్రతి పద్ధతిని బాగా ఉపయోగించారు. ఈ పద్ధతితో, సందేశమంతా పూర్తిగా మాటల్లో వ్రాసికొని, ప్రసంగీకుడు మక్కీకి మక్కీగా చదువుతాడు, కొద్దిమంది మాత్రమే ఈ పద్ధతిని ఫలభరితంగా ఉపయోగించారు, ఎందుకంటే నీవు చదువుతూ, నీ చేతి ప్రతికి బోధించుకున్నట్టు కన్పించకుండడం కష్టం.

కొందరైతే జ్ఞాపకం పెట్టుకునే పద్ధతిని బాగా ఉపయోగించారు. ఈ పద్ధతిలో ప్రసంగమంతా మాటకు మాట వ్రాసి, కంఠస్తం చేస్తాడు. కొద్దిమంది మాత్రమే అంత టేలెంటే గలవారైయుండి ఈ పద్ధతిని ఫలభరితం చేశారు. ఆ ప్రసంగీకుడు తానేమి చెప్పనైయున్నాడో దాన్ని జ్ఞాపకం చేసికొనడంలో ఎంతగా నిమగ్నుడైయుంటాడంటే, తన మాటలను అతడు ఫీలింగ్స్ లేకుండా మాట్లాడేవరకు ఉంటాడు.

ఈ పఠనంలో యివ్వబడిన సిద్ధపాటు యొక్క మెట్లు "అనర్గళంగా మాట్లాడే" గురితో సమీపింపబడ్డాయి. అది పెద్ద మాట. చిన్నగా, అధికమైన చేతి ప్రతితో పెనవేయబడకుండ మాట్లాడడం అని దానికి భావం. ఆలోచించుకున్న నీ పాయింట్సన్నీ వచ్చాయనే నిశ్చయత కొరకు, పూర్ణంగా సిద్ధపరచుకొని వ్రాతలో పెట్టిన చేతి ప్రతిని నీవు సిద్ధపరచుకొని యుండవచ్చును గాని, నీతోకూడా స్పీకర్స్‌స్టాండ్ వద్దకు దానిని తీసికొని వెళ్లవద్దు. వాస్తవంగా నీకు స్పీకర్స్‌స్టాండే అవసరముండదు, నీవు ఈ విధంగా మాట్లాడ తలచుకొంటే సిద్ధపాటులేకుండ, అప్పటికప్పుడే నీవు మాట్లాడుతున్నట్టు అది కన్పిస్తుంది. నీవు నీ అవుట్‌లైన్ను కంఠస్తం చేసియుండవచ్చు లేదా నీ ఆలోచనా క్రమాన్ని "చిత్రించు కొని" యుండవచ్చు, కాని నీ ప్రసంగం యావత్తును నీవు కంఠస్తం చేయలేదు. దానితో నీవు కాలం గడిపావ్. దానిపై వేదనపడ్డావ్, దాన్ని జీర్ణించుకున్నావ్; అయితే ప్రసంగించేవరకు నీ సందేశం యొక్క పదాలు రూపు దిద్దబడలేదు. క్లుప్తంగా "కీలకపు మాటల" అవుట్‌లైన్ నీ బైబిలులో ఉంచుకొని, నీ ఆలోచనా క్రమాన్ని జ్ఞాపకం తెచ్చుకునేలా దాన్ని ఉపయోగించుకోవచ్చు, కాని వర్తమానం అందించే సమయమంతటిలో అటూ యిటూ తిప్పుకొనడానికి కాగితాల కట్టతో నీవు భారం

మోపబడలేదు. ప్రసంగించడం అనేది అనర్గళంగాను, సహజంగాను ఉండి, శ్రోతలలో ఎడతెగని దృష్టి సంధింపుకు అనుకూలంగానే ఉంటుంది.

## కాయపు భాష

నీవు మాట్లాడుతూ ఉండగా, నీ దేహమంతా మరియు నీ ప్రత్యక్షత శ్రోతలకు సందేశాన్ని అందిస్తూంటాయి. వర్తమానం అందించే వాడవుగా భౌతికమైన నీ ఉనికిని శ్రద్ధను యివ్వవలసియుంటుంది.

1. సమకాలిక మర్యాదతో నీటుగా వస్త్రాలు ధరించుకో. వస్త్రధారణలోగాని, తలదువ్వడంలోగాని అనువుకాని దృష్టి నీమీద నిలువకుండేలా జాగ్రత్తపడు.

2. నిటారుగా నిలిచియుండి, నీ వర్తమానాన్ని ఉదహరించడానికి రూపు మార్చు కుంటేతప్ప, రమ్యంగా కన్పించడాన్ని మెయిన్‌టెయిన్ చేయి.

3. నీ శ్రోతలతో దృష్టి సంధింపును మెయిన్‌టెయిన్ చేయాలి. నీవు సీలింగ్‌వైపో, నేలవైపో, లేక శ్రోతల తలలమీదుగానో చూస్తున్నట్టయితే, వారితో కాకుండ నీవు యింకెవరితోనో మాట్లాడుతున్నట్టి భావన వారికి కలుగుతుంది. ముందునుండి వెనుకకు, ఈ ప్రక్కనుండి ఆ ప్రక్కకు నీ కనుదృష్టి ఎడతెగక శ్రోతలను పారజూస్తూనే ఉండాలి. నీవు ఒంటరిగా ఒకనితో చదువుతున్నట్టయితే, నీవు అతనిని, అతడు నిన్ను చూచుకొంటూ ఉంటారు. దృష్టి సంధింపు అనేది నీ వర్తమానాన్ని వ్యక్తిగతం చేస్తుంది.

4. ఉత్సాహకరమయ్యింది నీకు సంభవించితే యింట కూర్చుండి నీ స్నేహితునికి నీవు చెప్పేరీతిలో, సంభాషించే స్టైల్లో ఉపన్యసించు. వ్యక్తపరచుకునే నీ విధానం స్వర కదలికలు, సంజ్ఞలు, వగైరాలన్నీ నీ భావాన్నే వ్యక్తం చేస్తూ ఉంటాయి. నీవు ఎలా మాట్లాడుతున్నావు, ఎలా సంజ్ఞలు చేస్తున్నావనేవాటి మీద నీవు నీ దృష్టిని నిలపడం లేదు, కాని నీవు ఏమి మాట్లాడుతున్నావో దానిమీదనే నీవు దాన్ని నిలుపుతున్నావు. స్వర కదలికలు, సంజ్ఞలు సహజంగానే ఉన్నాయ్. శ్రోతలముందు అందరికి వినిపించేలా నీ స్వరాన్ని పెంచవచ్చు, కాని సంభాషణా గాత్రాన్నే యింకా మెయిన్‌టెయిన్ చేయాలి. మరియొకనిలా వినిపించడానికి ప్రయత్నించకు.

అంశాన్ని గూర్చిన విషయమే “సంభాషణా ధోరణి,” ఎలాటిదో నిర్ణయించవచ్చు. ఒక తోటను ఎలా నాటాలో నీవు చెప్పేటప్పుడు ఉపయోగించే స్వరానికిని, రాత్రివేళ నీ పొరుగువాని యిల్లు కాలుతుందని చెప్పేటప్పుడు ఉపయోగించే స్వరానికి తేడావుంటుంది. ఓ వీధి మూలలో నిలిచి నీ పొరుగువాని యిల్లు కాలిపోతుందని నీవు చెప్పుతున్నట్టు ఊహించు. వారిని మేల్కొల్పడానికి నీవు వారి తలుపులను కొట్టి, పొగతో నిండిన వారి యింటిలోనికి జొచ్చి, వారందరిని వెలుపలికి రప్పించడానికి వారికి సహాయపడినట్టు నీవు చెప్పుతూ ఉండగా, నీ కథను వినడానికి యింకా యితరులు పోగయ్యారు. గుంపు ఎక్కువయ్యేకొద్ది నీ స్వరం మెల్లగా పెదుగుతునే ఉంటుంది. సంజ్ఞలు ఎక్కువ తేటగా కన్పిస్తాయి. నీవు అలా ఎందుకు చేస్తున్నావో కనీసం ఆలోచించవు, గుంపుకు సమాచారం అందించే డైనమిక్స్‌కు అది కేవలం సహజమైన బదులైయుంటుంది. అయినా, మరొక విధమైన స్పీకింగ్ స్టైలుకు లేదా “ప్రీచర్ టోనుకు”

నీవు సడన్‌గా మార్చవు.

ఇప్పుడు, అదే వీధి మూలలో నిలిచి ఒక తోటను ఎలా నాటాలో నీ స్నేహితునికి వివరిస్తున్నావనుకో, అప్పుడు నీ స్వరము, సంజ్ఞలు ఎంత వ్యత్యాసంగా ఉంటాయో ఊహించు, మరల, తోటను నాటడానికి ఆసక్తి గలవారు అక్కడ ఆగి ఆలకించుతున్నప్పుడు, నీ స్వరం యొక్క వాల్యూమ్‌లోను, సంజ్ఞలలోను మార్పులు జరుగుతాయ్. ఇంతకు ముందటిదానివలె నీవు ఆసక్తిని కనుపరచినా, దానిలో ఉండే ఉద్రేకము కొంచెం తగ్గుతోంది. నీవు సహజంగాను, సంభాషించినట్టుగాను ఉంటావు. శ్రోతలకు నీవు వర్తమానాన్ని అందించేటప్పుడు నీవు అదే విధంగా ఉండాలి.

5. ఉత్సాహముతోను, ఉద్వేగంతోను మాట్లాడు. ఏ విధమైన ఉద్వేగము, ఉత్సాహము నీ శ్రోతలు ఫీల్ అవ్వాలని నీవు కోరతావో అలాగే నీవు ఫీల్ అవ్వాలి. తన యిల్లుకాలి పోతుందని ఒక మనిషికి నీవు ఎలా చెప్తుతావు? ప్రాముఖ్యత, అర్జెన్సీ అనే భావంతో నీవు అతనికి చెప్పవా? "చావు – బ్రతుకులు" అనే (అర్జెన్సీతో) అతివేగపు అవసరతతో, నీవు అలా చేస్తున్నట్టు గ్రహించకుండానే, దాదాపు నీవు ఆ సందేశాన్ని అందించియుండవచ్చు. నీవు నీ స్వభావసిద్ధమైన ఫీలింగ్సును వ్యక్తపర్చుతావు, తక్షణమే అతడుకూడా అలాగే ఫీలౌతాడు. వాస్తవంగా, అది అతని యిల్లు గనుక, అతడు నీ కంటే మరి ఎక్కువైన ఉద్రిక్తతతో ఫీల్ అవ్వవచ్చు.

లోకంలోని ప్రతివ్యక్తి దేవుని వాక్యము వినవలసిన అవసరముంది. అది వారికి నిత్యజీవ మరణాలకు సంబంధించింది. ప్రభువైన యేసు క్రీస్తుకు "అవును" లేక "కాదు" అని చెప్పే అవకాశానికి పాత్రుడై ప్రతి స్త్రీ పురుషుడు ఉంటాడు. భూమిమీద అది అత్యంతవేగపు అవసరమైయుంది. అలాటి చావు – బ్రతుకుకు సంబంధించిన కథను ఉత్సాహపూరితుడవు కాకుండ ఒకనికి ఎలా చెప్తుతావో?

## ముగింపు

ఈ పాఠాన్ని, ఈ పఠనాన్ని మనం సంపూర్తి చేస్తూ ఉండగా, దైవసందేశాన్ని అందించే వర్తమానికునికి తగినట్టి గుణగణాలను సూచించే స్వభావలక్షణాలను, కలిగించే తలంపు లను మరొకసారి లెక్కించుదాం.

1. దేవుని ఆనందింపజేయడానికి నీ సందేశాన్ని అందించు. ఇతరుల యొక్క మన్ననలను పొందగోరి నటనచేయడమో లేక వారికి అనుకూలంగా మాటలాడాలని శోధింపబడడమో అనే వాటి విషయం జాగ్రత్తగా ఉండాలి. తన చుట్టునున్న జనులను సంతోషపెట్టుటకాక, దేవుని సంతోషపెట్టుటయే తన గురియని పౌలు గలతీ ప్రాంతపు క్రైస్తవులకు తేటపరచాడు (గలతీ. 1:9–11). తన కోర్కె తన తండ్రిని ఆనందింపజేయడమే అనే విషయంపై ప్రభువైన యేసు ఏ సందేహాన్ని మిగల్చలేదు (యోహాను 4:34; 6:38; 8:29).

2. సిలువను ప్రదర్శించునట్లు నీ వర్తమానాన్ని అందించు. "సిలువవేయబడిన యేసు క్రీస్తును తప్ప" మరిదేనిని ఎరుగకుందునని పౌలువలే నిశ్చయించుకో (1 కొరింథీ. 2:2).

3. దీనమనస్సు కలిగియుండు. "తన్నుతాను హెచ్చించుకొనువాడు తగ్గింపబడును;

తన్నుతాను తగ్గించుకొనువాడు హెచ్చింపబడును” అని ప్రభువైన యేసు చెప్పిన మాటలను జ్ఞాపకం చేసికో (మత్తయి 23:12).

4. నిష్కపటముగా ఉండు. దేవుని ప్రజలకు యెహోషువ యిచ్చిన వీడ్కోలు సందేశం సువార్తికులకు, ఉపదేశకులకు మంచి సలహానిస్తుంది. “కాబట్టి మీరు యెహోవాయందు భయభక్తులుగలవారై, ఆయనను నిష్కపటముగాను సత్యముగాను సేవించుడి” (యెహోషువ 24:14).

5. నీవు ఏ ఘనతను తీసికొనక, దేవుని మహిమపరచు. వర్తమానం లేకుండ నీవు వర్తమానికుడవై యుండలేవుగదా? వర్తమానం దేవునిది. సమస్త మహిమ ఘనత ఆయనదే, అది ఆయనకే చెందాలి. “సకల యుగములలో రాజైయుండి, అక్షయుడును అదృశ్యుడునగు అద్వితీయ దేవునికి ఘనతయు మహిమయు యుగయుగములు కలుగును గాక. ఆమెన్” (1 తిమోతి 1:17).

**ట్రూత్ ఫర్ టుడే నీవు పొందుతున్నట్టయితే**

**మేము తెలిసికోవాలి!**

ఈ మెటీరియల్స్‌ను నీకు పంపించడానికి మేము సంతోషిస్తాం, అయితే ఫైల్‌లో ఉంచడానికి వ్రాత పూర్వకమైన కొంత సమాచారం మాకు కావాలి. ఇటీవల నెలలలో మీలో అనేకులు మాకు వ్రాశారు, కాని ఈ మెటీరియల్స్ ప్రింటెడ్ ప్రీచర్ స్కూలు ప్రతి విద్యార్థి పొందుతున్నట్టు మేము రూఢిగా తెలిసికోవాలి. కనీసం పన్నెండు నెలలలో ఒక్కసారైనా దయతో మాకు వ్రాయండి. మరియు ఈ క్రింది ప్రశ్నలకు జవాబు లివ్వండి:

- ప్రతి సంవత్సరం 6 పాకేజీల మెటీరియల్స్ మీకు అందుతుందా?
- సరియైన చిరునామాకే మెటీరియల్స్ పంప బడుతున్నాయా?
- ప్రసంగించడంలోను ఉపదేశించడంలోను మెటీరియల్స్ ఉపయోగించ బడుతున్నాయా?

ఈ విషయంలో మీ సహకారానికి వందనములు. మీరు ఈ క్రింది చిరునామాకు మాకు వ్రాయండి: Truth for Today, 2209 S. Benton, Searcy, AR. 72143, USA.

# భూస్థాపనకు సంబంధించిన ఆలోచన :

# "మరణము చేయలేనిది"

మరణము సర్వశక్తియైయున్నట్టు తరచుగా భావించబడుతుంది. వాస్తవంగా, మరణానికి గొప్పశక్తి ఉంది. అది నరునికంటే బలమైనది. వైద్య విజ్ఞానముకంటె అది బలమైనది.

అయినా, మరణం దేవునికంటెను ఆయన వాక్యముకంటెను బలమైనది కాదు. మరణము యొక్క పరిమితులను ఆలోచించడం ఆదరణగా ఉంటుంది. క్రీస్తునందు మనకున్న రమ్యమైన దీవెనలు మరణంచేత లయపరచబడవు.

**I. మరణం మన ఆత్మలపై పనిచేయనేరదు.**

A. "మరణమా, నీ ముల్లెక్కడ?" అని క్రైస్తవుడు మరణాన్ని గూర్చి చెప్పవచ్చు (1 కొరింథీ. 15:55).

B. మరణం మన దేహాలను తాకవచ్చు, కాని దాని చల్లని వ్రేళ్లను మన ఆత్మలపై పెట్టలేదు (ఫిలిప్పీ. 1:23, 24; యోహాను 8:51; 11:25).

**II. మరణము మన దేహాలను ఉంచుకోలేదు.**

A. మరణం యొక్క స్వాధీనంలో దేహము నిరంతరం ఉండదు (1 కొరింథీ. 15:35-50).

B. దేహములపై మరణ విజయం కేవలం తాత్కాలిక మయ్యిందే (ఫిలిప్పీ. 3:21).

**III. మరణము మన పలుకుబడిని లయపరచలేదు.**

A. తన వెనుక క్రైస్తవుడు సత్క్రియల సారను విడిచివెళ్లతాడు (తీతు 3:1).

B. ఈ సత్క్రియలు అతనివెంట వెళ్లతాయి (ప్రకటన 14:13).

**IV. మరణము మన సహవాసాన్ని తొలిగించలేదు.**

A. మరణంనొద్ద క్రైస్తవుడు గొప్పదైన, ఉన్నతమైన సహవాసంలోనికి ప్రవేశిస్తాడు (ఫిలిప్పీ. 1:21-24).

B. వేరే లోకంలో మరోవైపు ఉన్న సంఘ సహవాసాన్ని అతడు అనుభవిస్తాడు.

## ముగింపు

గనుక, మరణంకంటే బలవంతుడైన దేవుని మనం ఆశ్రయించాలి. సువార్త ప్రక్కన నిలిపితే మరణం బలహీనంగా కన్పిస్తుంది: ప్రభువైనయేసు మరణబలమును లయపరచాడు.

డాక్టర్. ఎడ్డీ క్లోయర్